భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# పత్తికొండలో న్యాయవాదులు నిరసన




**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా:** 2025 డిసెంబర్ 24న కోర్టులో ముద్దాయిని లొంగిపోకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడిన చిప్పగిరి, పత్తికొండ ఎస్సైలపై చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని న్యాయవాదులు ఎన్.కృష్ణయ్య, చంద్రశేఖర్ నాయుడు, మహేష్ మంగళవారం పత్తికొండలో నాలుగు స్తంభాల మండపం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. న్యాయవాదులు, పోలీసుల నిర్లక్ష్యం న్యాయవ్యవస్థకు అవమానం కలిగిస్తుందని, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్యలు లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జెగ్గిలి రవికుమార్, జాయింట్ సెక్రటరీ నరసరావు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar